ముందొక విన్నపం: i wrote this piece after watching this week's ABC nightline and 20/20 which focussed on the shocking revealations of the culture of sexual harassment in the military here. it is sad that even in a land where women have broken all barriers, their basic rights are violated so flagrantly. this piece is not about the brave soldiers of one country or other who sacrifice their lives for the protection of the freedom of their countrymen. it is about the culture of abuse by the powerful and the wealthy of those who r less fortunate or less powerful. it is about the culture of bullying by powerful groups, companies and nations of less powerful ones. if this piece says anything otherwise, it should only be taken as my failure to put thoughts in words.

కంచే చేను మేస్తే

భటులం
రక్షక భటులం
భూగోళంలో ఏ మూలైనా, భక్షించేదే మా కులం

మేం జరిపేదే ప్రజాస్వామ్యం
మేమిచ్చినదే స్వాతంత్ర్యం
కాదన్నారా! నిరంకుశం, ఔనంటేనే మనం మనం

మీ ప్రజలా, వారెవ్వరు
మీ విభులం మేముండగ
మీ ధనమే మాకు ప్రియం, కాదేదీ మా కనర్హం

మేం జరిపే యుద్ధ కాండలో
మా వైపుంటే జయం జయం
మా వైపున్నా పడతులు మాత్రం, మా చేతుల్లో హరం హరం

తొలినాడేమో ఆదిమవాసి
మరునాడేమో తెలుపవ్వని జాతులు
ఈనాటికి మహిళలు, రేపవరైనా లేదాశ్చర్యం

సబలైనా మా ముంగిట అబలే
విటులైనా మా భటులందరు విభులే
న్యాయం లేదు, ధర్మం లేదు, మా గుప్పిట బిగిసిందంతా హరమే